
# మొగలిపువ్వు




నెమలూరి భాస్కరరావు

ప్లాట్‌ఫారం అంతా హడావిడిగా ఆతృతగా అటూ ఇటూ తిరుగుతున్నారు జనం. రైలు దిగేవాళ్ళు దిగుతున్నారు. ఎక్కేవాళ్ళు ఎక్కుతున్నారు. చిరుతిళ్ళు అమ్మేవాళ్ళు గొంతులు చించుకొంటూ అరుస్తున్నారు.

"కరుణా! ఒకమాటడుగుతాను సమాధానం చెపుతావా?" కరుణామయ చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అంది రాజ్యం.

"అడుగురాజ్యం! నీలాంటి ఆప్తురాలికి కూడా చెప్పుకోలేని రహస్యాలేముంటాయి నాదగ్గర?" చిరునవ్వు నవ్వుతూ అంది కరుణామయి.

"నీ అభిమాన రచయిత మాధవ్‌ను తిరస్కరించి, మధుబాబును వివాహం చేసుకోవటంలోగల నీ అంతర్యం నాకు బోధపడటంలేదు. మధుబాబు ధనాని చూసి ఆశపడావా?"

"ధనం! హుఁ! ధనంచూసి భ్రమపడి జీవితాన్ని ముళ్ళ బాటకి మళ్ళించుకునేటంతటి అవివేకినికాను" విరక్తిగా నవ్వుతూ అంధి కరుణామయి.

"ఆశ్చర్యంగా మాట్లాడుతున్నావు కరుణా! ఇన్నాళ్ళూ మాధవ్‌ను గొప్ప

నేను చెప్పినా వినలేదు" అన్నారు స్వామీజీ నెరసిపోయిన తన బారాటి గడ్డాన్ని సవరించుకుంటు.

"అలా అనకండి స్వామీజీ, నా పేద చెల్లెళ్ళకు, అక్కలకు, నేను ప్రేమతో ఇచ్చే ఈ చిరుకానుక అనవసరపు ఖర్చెలా అవుతుంది!"

"బాగానే వుంది అప్పుడే నీలో గృహిణీ లక్షణాలు ఏర్పడ్డాయి మరయితే నాకేం కానుక ఇస్తావ్ తల్లీ!" నవ్వుతూ అన్నారు స్వామీజీ

"మీకింత కన్నా నేనేంఇవ్వగలను" అంటూ ఆయన రెండు పాదాలకు వంగి నమస్కరించింది కరుణామయి.

"దీర్ఘ సుమంగళీభవ" మనసారా ఆశీర్వదించారు స్వామీజీ గార్డు విజిల్ వూది. పచ్చ జెండా వూపాడు.

"వస్తాను మధుబాబూ! అమ్మాయిని జాగ్రత్తగా చూసుకుంటావ్ కదూ! వస్తానమ్మా కరుణామయి. రాజ్యం! పోదాం రా తల్లీ" అంటూ రైలు దిగారు స్వామీజీ.

"వస్తాను కరుణా!" రుద్ధకంఠంతో అని ప్లాట్ఫారం మీదకుదగిందిరాజ్యం.

రైలు కదిలింది కరుణామయి కళ్ళలో గిర్రున తిరిగాయినీళ్ళు! కళ్ళనీళ్ళు వత్తుకుంటూ, చేతులు వూపుతూ వీడ్కోలిస్తున్న రాజ్యం, స్వామీజీలను చూస్తూ, కను మరుగయిపోయే దాకా అలాగే వుండిపోయింది కరుణామయి.

* * *

చీకటిని చీల్చుకొంటూ ముందుకు సాగిపోతోంది. రైలు చెట్లు, పుట్టలు, ఎలక్ట్రిక్ స్తంబాలు, వెనక్కు పరిగెత్తుతున్నాయి రివ్వునవీచే చల్లగాలి ముఖానికి తగలకుండా. చెంగు కప్పుకుంది కరుణామయి. బెర్తుమీద పడుకుని గాఢంగా నిద్రిస్తున్నాడు మధుబాబు. ఆ ఫస్ట్క్లాస్ కంపార్టుమెంటులో వాళ్ళిదరూ తప్ప మరెవ్వరూలేరు. కరుణామయికి నిద్రపట్టడంలేదు కిటికిలోనుంచి బైటకు చూస్తూ కూర్చుంది ఏవేవో గత దిగాల జ్ఞాపకాలు, కందిరీగల్లామనో ఫలకంమీద ముసురు కుంటున్నాయి. స్వామీజీ అనాధాశ్రమంలో తను గడిపిన రోజులు. మాదవ్ సాహచర్యంలో తలమున్కలయిన క్షణాలు. ఆడుతూ, పాడుతూ రాజ్యం సక్కుబాయి. సుహాసిని, లాంటి స్నేహితులలో గడిపిన మధుర క్షణాలు ఆమె ఆలోచనలను గతంలోకి త్రోసేశాయి.

* * *

అందమైన ఆ ఆశ్రమంలో ఎంతో మంది అనాధ బాలికలు, స్వామీజీగారి చల్లని ప్రేమతో సంరక్షింపబడుతూండేవారు. తల్లీ తండ్రి వచ్చి అప్పచెప్పే పిల్లలు కొందరు. అసలు తల్లిదండ్రులే లేని పిల్లలు కొందరు. వున్నారో లేరో తెలియకుండా, ఎక్కడో దొరికి ఆశ్రమంలో చేర్చబడే వారు మరికొందరు పచ్చని చెట్లతో కలకలాడుతూ ఉండేది ఆశ్రమం. రకరకాల పక్షుల కిలకిలారావాలు, రాట్నాల చప్పుళ్ళు, స్వామీజీ మాతాజీల ఆదరణా, ఆప్యాయత ఎంత కఠినాత్ములనైనా సాధువులుగా మార్చ

గలవు. ఎన్నో కులాల వాళ్ళు, మతాల వాళ్ళు, అందరూ సహపంక్తిని భుజించే వారు, విశ్వమానవ సౌభాతృత్వానికి అడుగడుగునా చిహ్నాలు కనిపించే వక్కడ. ఒక నాడు మాధవి అనే స్నేహితురాలు అంది.

"కరుణామయీ! అనాధలుగా ఇక్కడ పెరిగే మనందరం, నిజంగా అనాధలం అయి వుండము కళ్లు కనపడని కానూం ధకారంలో పడి కొట్టుకుంటూ, తీరా కళ్లు తెరవని పశిపాప ప్రక్కలో కేరుకేరు మని రోధిస్తుంటే, లోకాని కెలాచూపిం చాలో తెలియక, అగాధరాలో ఎం చెయ్యాలో తోచక ఏవూరవతలో ఏపుట్ట చాటునో, గట్టుచాటునో, హృదయం రాయి చేసుకుని విడిచి చక్కాబోతారు. ఆ శిశువు ప్రాణాలు గట్టివైతే ఏబాట సారో జూచి, ఏ అనాధాశ్రమంలోనో అప్పగిస్తాడు, ఈలోగా ఏకుక్కా, నక్కా ఆగ్రుడ్డును ఎత్తుకుపోకుండా వుంటే. మనలో చాలామంది ఈవిధంగా ఇక్క డకు చేరిన వాళ్లమే" అంది. తన తల్లి దండ్రు లెవరో స్వామీజీకికూడా తెలియ దట. ఓ రోజు తెల్లవారేసమయానికి, తను పసిగుడ్డుగా ఏడుస్తూ, ఆశ్రమం వాకిట్లో దొరకిందట. అప్పటినుంచి స్వామీజీయే సంరక్షిస్తూ వచ్చారుతనను.

ఎంతో క్రమశిక్షణ వుండేది ఆశ్ర మంలో. తెల్లవారురూమున నేనిద్రలేవటం ఆశ్రమంలోని వృక్షాలకు వంతుల వారీగా బావిలో నీరు తోడిపొయ్యటం, కుసిగా స్నానాలుచేసి అందరూ కలిసి దైవ ప్రార్ధన చెయ్యటం, ఓ గంట నూలు వడకటం, చమపు, పట్టు, అల్లికలు, సాయంకాలం మళ్ళీ తోటపని, ప్రార్ధన భోజనం, చదువు, నిద్ర ఇదీ దిన చర్య. ప్రతి ఆదివారం స్వామీజీ భగవద్గీత చదివి అర్ధం చెప్పేవారు.

సంవత్సరాలు దొర్లిపోతున్నాయి. మనుష్యులతోపాటు మనసులు, వాటితో పాటు వూహాలుకూడా వికసిస్తున్నాయి. లోకాన్ని గురించి ఏదో తెలుసుకోవా లనే కుతూహలం పెరిగిపోతోంది. స్వామీజీ తెప్పించే పుస్తకాలన్నీ తీరిక సమయాల్లో వదలకుండా చదివేదితను. వార పత్రికలు, మాసపత్రికలు, నవ లలు నాటకాలు అనేకం వచ్చేవి ఆశ్ర మానికి ఆరోజుల్లోనే మాధవ్ రచనలు చూడటం తటస్థించింది తనకు, కుక్క గొడుగుల్లా రచయితలు తలెత్తుతూన్న ఆకాలంలో, మాధవుకూడా చిన్న రచ యితే అన్న భావంతో, మొదట్లో అతని రచనలు చదవకుండా నిర్లక్ష్యం చేసింది తను ఒక నాడు చదువుకోవటానికి ఏ. పుస్తకం దొరక్క, పాతపత్రికలు తిరగ వేస్తోంది తను. అందులోవున్న మాధవు రచన ఒకటి చదవటం తటసించింది. మొదటినుంచి చివరిదాకా చదివే వరకూ వదలలేక పోయింది. తను. పాఠకుణ్ణి ఆకట్టుకొనే అతని శైలి, హృదయాన్ని కదిలించే భావనా పటిమ, మధ్యమధ్య రచయితగా అతను పాఠకులకు చెప్పే జీవిత సత్యాలు, చమత్కారం జోడించి, సూటిగా ధైర్యంగా, తను చెప్పదల్చు కున్నది విశదంగా చెప్పే అతని నేర్పు, మొట్టమొదటిసారిగా అప్పుడే తనను

ఆకర్షించాయి. ఆ తర్వాత అతను వ్రాసిన నవలలు, కథలు, ఒక్కటికూడా వదలకుండా చదివింది తను. అతని ప్రతి రచనలోనూ, స్త్రీ జీవితమే ఇతి వృత్తం! సంఘంలో స్త్రీకి జరుగుతున్న అన్యాయాలను విడమరచి చెప్పి, అనాది నుండి ఆమెను అబలగా, బానిసగా రూపొందిస్తూ వచ్చిన పురుషజాతిని ఈసడిస్తూ, సంఘం స్త్రీనికూడా మనిషిగా గుర్తించి ఆమెకు స్వేచ్ఛా స్వాతంత్రాలిచ్చి, పురుషునితో సమానంగా గౌరవించాలని ఘోషించేవాడు. విషయం పాతదే అయినా ఎంతో నేర్పుగా పాఠకుల నరికట్టే శైలి అతనిది. అతన్ని ప్రత్యక్షంగా చూడకపోయినా, తన హృదయంలో నిలచిపోయాడు. అతని భావాలను గురించి, సంస్కారాన్ని గురించి, తన స్నేహితురాండ్రందరి వద్దా ఎంతగానో ప్రసంశించేది తను, ఒకనాడు రాజ్యం అంది.

"అతనన్నా, అతని రచనలన్నా నీకింత ఆపేక్ష ఎందుకు?"

"ఏ మనిషిలోనన్నా మంచితనం, సంస్కారం కనిపిస్తే, అపేక్ష కలగకేమవుతుంది రాజ్యం! అది సహజం కూడాను." అంది తను.

"నువ్వనేదానికి అర్థంలేదు కరుణా! కనీసం నీ కతనితో పరిచయంకూడా లేదు. మరీ విడూరం కాకపోతే, అతని మంచితనం గురించి నీకెలా తెలుసు!"

"అన్నం వుడికిందో లేదో తెలుసుకోవటానిక్కి, ఒక్క మెతుకు పట్టుకుని చూస్తే చాలదూ? రచయిత యొక్క మంచితనం భావాలు, సంస్కారం, అతని రచనల్లోనే కనిపిస్తాయి రాజ్యం"

"పొరపాటు పడుతున్నావ్ కరుణామయీ, రచయితల వ్రాతకు, వాళ్ళ జీవితాలకు ముడిపెట్టి ఆలోచిస్తున్నావు నువ్వు. వాళ్ళరచనల్లో కనిపించే ప్రతి ఆదర్శం, సంస్కారభావం వాళ్ళు ఆచరించి తీరారన్న నీ అభిప్రాయం పొరపాటు. మొన్నీమధ్యనే ఎక్కడో ఓ కథ చదివాను. ఆ కథలో ఒక రచయితే కథానాయకుడు. అతను ఆకలిమీదా పేదవారిమీదా కవిత్వంవ్రాసి గొప్ప రచయితగా పేరుపొందినవాడు. అతని ప్రతి రచనలోనూ ఆకలిగొన్న పేదవాడే కథానాయకుడు. బీదవాళ్ళ ఆకలి తీర్చలేని సమాజాన్ని, ప్రభుత్వాన్ని తన రచనల్లో దుమ్మెత్తిపోసే వాడతను.

ఒకరోజున తన గదిలో కూర్చుని ఏదో రచన సాగిస్తున్నాడు రచయిత. ఆకలితో అలమటించే బీదవాడిని కడుపు నిండా తిని జీర్ణించుకోలేని ధనవంతుడ్ని వర్ణిస్తూ వ్రాసుకుపోతున్నాడు. మంచి రసపట్టులోవుంది రచన. వేగంగా పరుగులుతీస్తోంది కలం. బైటనుండి ఎవరో బిచ్చగాడు అరుస్తున్నాడు.

"మాదా కబళం తల్లీ!" అంటూ రచయితకు ఆదేం వినపడటంలేదు. తన ధోరణిలో తను వ్రాసుకుంటున్నాడు. బైటనుండి బిచ్చగాడింకా గట్టిగా అరుస్తున్నాడు.

"రెండురోజులుగా కూడులేదు బాబూ అని. రచయిత ఆలోచనా స్రవంతికి

పిలుపు అంతరాయం కలిగించింది. పనిలో వున్నాను, పొమ్మన్నాడు బిచ్చగాడు కదలేదు. అరుస్తూనేవున్నాడు. రచయితకు కోపం వచ్చింది. మూడు చెడిపోతున్నందుకు కోపంగా నోటికొచ్చినట్లల్లా తిట్టాడు. పొమ్మని కసురుకున్నాడు అయినా బిచ్చగాడు కదల్లేదు. ఇంకా బ్రతిమాలుతూనే వున్నాడు. ఆఖరికి ఏం చెయ్యాలోతోచక తలుపులు బిగించుకుని కూర్చుని తిరిగి వ్రాసుకోసాగాడు. గంటా .... రెండుగంటలు అయేసరికి రచన పూర్తయింది. తృప్తిగా ఊపిరి పీల్చి తలుపులుతీసుకుని బైటికివచ్చాడు. ఇందాకట్నించిఅరచి ఆకలితోసొషవచ్చి గుమ్మంలోనే పడిపోయివున్న బిచ్చగాడు కనిపించాడతనికి.

విన్నావా కరుణా! సాహిత్యానికీ జీవితానికి ఎంతోదూరం వుందని ఇప్పుడేనా అంగీకరిసావా?" అంది రాజ్యం.

"ఏమో రాజ్యం! మాధవ్ రచనలు చదివిం తర్వాత నాకలా అనిపించటం లేదు. అతనిమీద నాకుపూర్తిగా విశ్వాసముంది సంస్కారం కలవాడని నా నమ్మకాన్ని నీ మాటలేమీ కదిలించలేవు కూడా"

"నీ ధోరణిమూస్తే అతను కనపడితే పెళ్ళాడేసే లాగున్నావే" నవ్వుతూ అంది రాజ్యం.

"నాకంత అదృష్టంకూడానా! కానీ ఒకటిమాత్రం నిజం. అతన్ని పొందగలిగిన స్త్రీ నిజంగా అదృష్టవంతురాలు అంది తను.

* * *

"ఇంకా నిద్రపోలేదా!" ఆవులిస్తూ లేచి కూర్చుని మధుబాబు అడిగిన ప్రశ్నకు, ఆలోచనలనుండి తేరుకుంది కరుణామయి తన త్రోవన తాను పోతూనేవుంది రైలు.

* * *

అనుకున్న కోరికలన్నీ సిద్ధిస్తే మానవ జీవితంలో అసంతృప్తి అనే పదానికి అర్థం లేకుండా పోతుందేమో! నేను బయలుదేరి వచ్చేరోజు స్టేషన్‌లో నువ్వడిగావ్ గుర్తుందా?

"మాధవ్‌ను ఎందుకు తిరస్కరించావు?" అని. "ఎందుకు ప్రేమించావు?" అని అడిగి వుంటే నా నుండి సరైన సమాధానాన్ని పొందగలిగి వుండేదానివి. మనుష్యుల యొక్క మంచితనాలవెనుక కుళ్ళు, అవినీతి దాగివుంటాయని తెలియని కాలంలో అతన్ని ఆరాధించాను తీరా ఆ సత్యం కాస్తా తెలిసింతర్వాత కూడ ఇంకెలా ప్రేమించను?

ఆ రోజు నీకు గుర్తుందా రాజ్యం?

మనందరం మధ్యాహ్నం రెండు గంటలవేళ ఆశ్రమంలోనూలువడుకుతూ కూర్చున్నాం. సక్కుబాయి సన్నటి స్వరంతో రామ్‌ధున్ పాడుతోంది. అందరం పనిలో నిమగ్నులమయి వున్నాం. మాతాజీ గ్రుడ్ల నీరు క్రక్కుకుంటూ వచ్చారక్కడికి. అందరం ఆశ్చర్యపోయాం.

"ఏమిటి మాతాజీ" ఆతృతగా అడిగింది రుక్మిణి. ఆవిడ బావురుమని ఏడుస్తూ,

"నెహ్రూజీ చనిపోయారట!" అన్నారు వెక్కిళ్ళమధ్య అందరి హృదయాలూ, స్పందన మానివేశాయి.

ప్రపంచం తలక్రిందులయిందా?

"ఏమిటి నిజంగానా?"

"మాతాజీ పొరపాటుపడ్డారేమో?"

"లేదు లేదు మా నెహ్రూజీ చనిపోరు. చనిపోలేదని చెప్పండి మాతాజీ" అందరూ తలో రకంగా మాట్లాడుతున్నారు. మాతాజీ చుట్టూచేరి ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు. అందరి కళ్ళలోనూ నీళ్ళు నిలచివున్నాయి.

ఏమిటీ అనుబంధం?

ఎక్కడో, ఎప్పుడూ మనం ప్రత్యక్షంగా చూడనివ్యక్తి చనిపోతే, ఎందుకొస్తున్నాయీ కన్నీళ్ళు?

ఇంతమందిచేత కన్నీరు కార్పించ గలిగిన నెహ్రూజీ నిజంగా ధన్యజీవి! అమరుడు.

"రఘుపతి రాఘవ" సన్నగా ఏడుస్తూ పాడుతోంది సుహాసిని.

"ఈవార్త నిజంగాదు. నెహ్రూజీ చనిపోవటం అసంభవం" ఏడుస్తూ గొణుగుతూ అటూ ఇటూ పిచ్చిగా తిరుగుతోంది సక్కూబాయి.

నాకేం పాలుపోవటంలేదు. నెహ్రూజీ చనిపోరు? లేదు....లేదు .... చనిపోవటానికి వీల్లేదు. ఏదో బాధ పేరుకుపోయింది. కళ్ళవెంట జల జలారాలున్నాయి నీళ్ళు. రాజ్యం నిజంగా ఆరోజు ఇప్పుడు గుర్తుతెచ్చుకుంటూంటే, అని పిస్తోందిగదా "సత్యం అంత కఠినంగా వుంటుందా?" అని.

మాధవ్ విషయంలోకూడా నేనిలాంటిదే ఓ కఠినసత్యాన్ని హఠాత్తుగా తెలుసుకున్నాను. శాంతదూత నెహ్రూజీ చనిపోయి అప్పటికి పది రోజులయింది. భారతజాతి యావత్తూ దుఃఖసాగరంలో మునిగివుంది. ఆయన ఆత్మశాంతికోసం, ఆనాడు దేశం నలుమూలలా అన్నదానాలు విరివిగా జరుగుతున్నాయి. అదేరోజు జీవకారుణ్య సంఘంవారుకూడా అన్నదానం చెయ్యాలని సంకల్పించారు. నువ్వూ నేనూ సక్కూబాయి సుహాసిని, రుక్మిణి, ఇంకా అయిదారుగురం వడ్డనలో సహాయపడటానికి అక్కడకువెళ్ళాం. గుర్తుంది కదూ!

పదిగంటలయే సరికల్లా, వంటవాళ్ళు ఇరవై బస్తాల బియ్యం వార్చి రాసి పోశారు. ఓ గదినిండా ఆకులు ఓగదిలో కట్టెలు, ఓ గదిలో పచ్చళ్ళు, ఇలా జీవకారుణ్య సంఘపు కార్యాలయం అంతా సరుకులతో నిండిపోయింది. రెండు మూడెకరాల ఆవరణగలజీవకారుణ్య సమాజపు ఆవరణలో చెట్లక్రింద వేలాది బీదవాళ్ళు. అడుక్కుతినే వాళ్ళు, భోజనాలకోసం ఆవురావురని ఎదురు చూస్తున్నారు. పదకొండింటికల్లా వడ్డన ప్రారంభమయింది. ఊరిలో గల వుత్సాహవంతులైన యువకులు కొందరు, హోంగార్డులు, జీవకారుణ్య సమాజపు కార్యకర్తలు, మనం, అందరం తలోపనీ చకచకా సాగిస్తున్నాం.

వడ్డన ప్రారంభమయింతర్వాత మనం దరం తలోదారీ అయిపోయాం. నేను

కూడా అన్నం కావలసిన వాళ్ళకు అన్నం కూరలు కావలసిన వాళ్ళకు కూరలు, ఏది దొరికితే అదివడ్డిస్తున్నాను. దాదాపు అప్పటికి వెయ్యిమందికి పైగా భోజనాలయిపోయాయి. మళ్ళీ ఎక్కడినుంచో గంగా ప్రవాహంలా వస్తూనేవున్నారు. రెండో పంక్తి భోజనాలకోసం, విస్తరాకులు తేవటానికి, అవి స్టోర్ చేసినగది దగ్గరకు పరుగు తీశాను – ఆ గది దూరంగా విసిరేసినట్లు దూరంగావుంది. ఓ మూల. తలుపులు దగ్గరగా వేసి వున్నాయి. లోపలకు అడుగు పెట్టబోయిన నేను హఠాత్తుగా ఆగిపోయాను. లోపలనుంచి ఏవో మాటలు వినపడుతున్నాయి.

"వదులు.... వదులు" అంటోందొక స్త్రీ కంఠం. అది సుహాసిని కంఠమే! సందేహం లేదు! ఉలిక్కిపడ్డాను. తలుపులు త్రోసుకుని ఒక్క వుదుటన లోపలకు ప్రవేశించాను. అక్కడి దృశ్యం చూసిన తర్వాత కోపం బుసలు కొట్టింది నాలో. బహూశా ఇరవై ఏళ్ళుంటాయేమో పైజామా, గ్లాస్కో లాల్చీ ధరించిన యువకుడొకడు, సుహాసినిని బలంగా రెండు చేతులతో బంధించి, దగ్గరకు లాక్కోవాలని ప్రయత్నిస్తున్నాడు. ఆమె విడిపించుకోవాలని పెనుగులాడుతోంది. నన్నుచూసిన ఆ వ్యక్తి నిరుత్తరుడై తక్షణం ఆమెను వదలి, బైటకు పోయాడు. సుహాసిని ఏడుస్తూ నా హృదయంమీద వాలిపోయింది. ఆ తర్వాత ఆమె చెప్పింది.

తను ఆకులు తేవటానికి ఈ గది లోకి వచ్చిందట. తన వెనకే అతనూ వచ్చి బలాత్కారంచెయ్య బోయాడని; అది విన్న నా హృదయం పురుషజాతి మీద అసహ్యంతో నిండిపోయింది.

"ఛీ....ఛీ.... ఏం మనుష్యులువీళ్ళు. ఒంటరిగావున్న ఆడదాన్ని చూస్తే వీళ్ళకింత అలుసెందుకు? పైగా ఇలాంటి పవిత్రమైన అన్నదానం జరుగుతున్న చోట, తన తుచ్ఛవాంఛకోసం, వివాహం అయి, నూరేళ్ళు వర్ధిల్లవలసిన ఒక అమాయకురాలి జీవితాన్ని బలితీసుకోవాలనుకున్న, అతని పురుష జాతి మీద అసహ్యం వేసింది.

అందలేనివాళ్ళం! పైగా ఆడవాళ్ళం. ఈ విషయం బైటకు పొక్కకుండా వుండేందుకై భగవంతుణ్ణి వేయివిధా

---

### ప్రమాదం

ప్లీడర్: (క్రాస్ పరీక్షలో) ఏమయ్యా! కారు డ్రైవరు కారును నీమీదినుంచి పోనియ్యకుండా పడపడానికి అవకాశం వుందంటావు. బాగా ఆలోచించి చెప్పు.

సాక్షి : ఉందండి. అయితే ఆ సమయంలో రోడ్డుమీద ఇద్దరం వున్నాం. నేనూ–ఓ అమ్మాయి. ఆ అమ్మాయంటే జాలిపడ్డాడేమో మరి నా మీదనుంచేపోనిచ్చాడు.

---

ఉగా ప్రార్థించాం. ఈ విషయం ఆఖరికి మరెవరికికూడా చెప్పకుండా దాచాం ఇన్నాళ్ళూ. ఎంతో పవిత్రంగా గడపవలసిన ఆ రోజు అలా ముగిసింది. ఆ తర్వాత సుహాసిని నాతో అని ఏడ్చింది చాలాసార్లు.

"ఆనాడు నువ్వే రాకపోతే నా జీవితం ఏమయివుండేదో! అని అప్పుడు నాకేమనిపించేదో తెలుసా ? ఆ వ్యక్తి మళ్ళా కనపడితే, చెప్పుతో కొట్టాలనిపించేది. ఆ తర్వాత రెండు మూడు నెలల కనుకుంటాను సుహాసిని వివాహం జరిగిపోయింది. ఆమె వెళ్ళిపోయేరోజు నే నన్నాను.

"అదృష్టవంతురాలివి సుహాసినీ. నీ జీవితం సుఖప్రదం కావాలని ఆసిసున్నాను" అని. అప్పుడా పిచ్చిపిల్ల నాకేమని సమాధానమిచ్చిందో తెలుసా ?

"నిజమే! కరుణా! ఎంత అదృష్టవంతురాల్ని కాకపోతే, ఆరోజు నీవల్ల రక్షించబడ్డాను. నేనే నిజంగా విధాతనైతే నీలాంటివాళ్ళనో లక్షమందిని సృష్టించివుందును" అంది.

"ఎందుకు ?" అన్నాను చిరునవ్వుతో.

"నాలాంటి అభాగినులను రక్షిస్తూండటానికి"

"అక్కడే పొరపడుతున్నావ్ సుహా! నాలాంటివాళ్ళను లక్షమందిని సృష్టించటంకన్నా, నీ కపకారం చెయ్యబోయిన ఆ దుర్మార్గుడు లాంటి వార్ని అసలు సృష్టించకుండా వుండటం మంచిదికదూ!"

"నువ్వు కథల్లో పాత్రల్లా మాట్లాడుతావు కరుణా! ఎందుకు మాట్లాడవు ? అదంతా ఆ మాధవ్ సాహచర్యం - సారీ సాహిత్య ప్రభావం." అంది నన్ను వుడికించటానికి-మాధవ్ పేరువింటే నా హృదయం ఆనందంతో పులకలువేసేది. ఒక్కొక్కసారి అనుకునేదాన్ని.

"అందని పండ్లమీద ఆశపెంచుకుంటున్నానేమో ! అని. ఆశించినంత మాత్రాన మునిగిపోయిందేమిటి లెద్దూ అని సరిపెట్టుకునేదాన్ని. అసలు తన మీద మమకారం గలిగిన జీవివకటి ఇక్కడవుందని మాధవ్‌కు తెలుసా ? నవ్వొచ్చేది. ఎక్కడోవున్న అతనికివిషయం ఎలా తెలుస్తుంది ? ఒకవేళ మాధవ్ వివాహితుడేమో ? అనుకున్నప్పుడు నా హృదయం చివుక్కుమనేది. అంతలోనే తేరుకుని, రచయితగా అతన్ని ఆరాధిస్తున్న నాకు అతను వివాహితుడైతేమాత్రం ఏం తెమ్మని సరిపెట్టుకునేదాన్ని. కానీ హృదయాంతరాళాల్లో ఏమూలో, నా అంతఃకరుణ, అంతర్యం అందుకు అంగీకరించక కాదు.

ఆరోజు మనందరం కూర్చుని మాటలాడుకుంటూండగా మాతాజీవచ్చి, నన్ను స్వామీజీ పిలుస్తున్నారని చెప్పారు. నేను లేచి స్వామీజీ కుటీరంవైపు వెళ్ళాను. నేను వెళ్ళేసరికి స్వామీజీ ఎవరో యువకుడితో కూర్చుని మాట్లాడుతున్నారు.

నేను తటపటాయించి గుమ్మంలోనే ఆగి పోయాను.

"రామ్మా లోపలకు" అన్నారు స్వామీజీ ఆదరంగా. లోపలకువెళ్ళి తలవంచుకుని స్వామీజీ ప్రక్కన నిల్చు న్నాను.

"చూడు "కరుణామయీ! వీరొక అనాధను వివాహం చేసుకోవాలని ఇక్క డకు వచ్చారు. మీ అందరి ఫోటోలు చూపించాను. ఆయనకు నువ్వు నచ్చేవట. అందుకే నిన్నుపిలిపించాను. నీకూ నచ్చితే ఏ అభ్యంతరమూ ఉండదింక" అన్నారు స్వామీజీ. నే నాశ్చర్యపోయాను. పచ్చి వెలక్కాయ గొంతున పడట్లయిది. ఇంత హఠాత్తుగా పెండ్లి అనేసరికి ఉక్కిరి బిక్కిరయిపోయాను. పైగా ఆ యువకుణ్ణి సరిగా చూడనన్నాలేదింత వరకు. ఎలా వున్నాడో ఏమో తలెత్తి క్రీగంట పరీక్షగా చూశాను. నా శరీరం ఝల్లుమంది. నా రక్తం కుతకుత లాడి పోయింది. ఆవేశంతో వణికి పోయాను. అతనెవరో కాదు. సుహాసిని శీలాన్ని అప హరించబోయిన దుర్మార్గుడు.

అతనే! చిరునవ్వుతో చూస్తున్నారు నన్ను. బహుశా నన్ను గుర్తించలేదేమో! ఆవేశాన్ని అణచుకుంటు,

"స్వామీజీ! మీతో ఏకాంతంగా మాట్లాడాలి?" అన్నాను.

"అలాగే తల్లీ! క్షమించాలి నాయనా! ఒక్కనిమిషం!" అంటూ అతనికోచెప్పి, నాతో పాటు కుటీరం బయటకు వచ్చారు. ఇద్దరం కుటీరానికి దూరంగా వున్న పొగడచెట్టు క్రిందకు వెళ్లాము. స్వామీ జీకి జరిగిన కథంతా చెప్పాను.

"ఇప్పుడు చెప్పండి బాబా! మీ అభి ప్రాయం ఏదైనా సరే అంగీకరిస్తాను" అన్నాను.

స్వామీజీ కళ్ళు చెమర్చాయి.

"వద్దు కరుణామయీ! అతను చేసిన ఘోరాన్ని కళ్ళారాచూసిన నువ్వు అతన్ని చేసుకుని సుఖించలేవు. అతను నిన్ను బాధించకపోయినా, అతని మన స్తత్వం గతం నిన్ను కృంగదీస్తుంది. కానీ ఆశ్రమ ఆర్థిక దృష్ట్యా, మీలో ఎవరో ఒకరు అతన్ని చేసుకోకతప్పదు. వచ్చిన అవకాశాలు మనం జారవిడుచు కోకూడదు తల్లీ! అయినా రచయితగా లోకానికి నీతులుచెప్పే అతను ఇలాంటి పని ఎలాచేశాడా అని ఆశ్చర్యంగావుంది నాకు," అన్నారు స్వామీజీ.

"ఆయన పేరేమిటి బాబా?"

"మాధవ్ లు తల్లీ!" ఎటో చూస్తూ అన్నారు స్వామీజీ. ప్రపంచమంతానాకళ్ళ ముందుగిర్రున తలక్రిందులయినట్లయింది. ఏమిటీ ఇతనా మాధవ్? ఇన్నాళ్లూ నే ఆదర్శ రచయితగా కలలు కంటూన్న మాధవ్ ఇతనేనా వద్దు భగవాన్! వద్దు! మాధవ్ అతను కాకుండా చెయ్యి నీ సృష్టి మరీ యింత ఘోరంగా వుంటుం దనుకోను!" అని విలపించాను.

"నిజమా బాబా" అన్నాను భారంగా.

"అవునమ్మా! అయితే నీకిష్టంలేదని చెవుతాను. ఇష్టపడితే ఇంకొకరినన్నా చేసుకుంటాడు. లేదా వెళ్ళి!" అన్నారు.

నాలో ఏదో నిర్ణయం జరిగింది.

"చెప్పండి స్వామీజీ! నాకిష్టం లేదనే చెప్పండి" అంటూ ఇంక అక్కడ నిలవలేక. ఒక్క పరుగులో ప్రార్థనా మందిరం చేరి! భగవంతుని పాదాల ముందుపడి చాలాసేపు ఏడ్చాను.

నేను తిరస్కరించిన మాధవ్ సక్కుబాయిని చేసుకోవటానికి అంగీకరించి, ముహూర్తం పెట్టించుకురావటానికి వెళ్ళిపోయాడు. మీరంతా నన్ను ఎంతగానో నిందించారు.

ఇన్నాళ్ళు కలలు కంటున్న మాధవు కాళ్ళదగ్గర కొస్తే, కాలతన్నానన్నారు. వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకున్నావని తిట్టలేదూ అసలు తిరస్కరించటానికి కారణమేమిటని నన్నెందుకు బలవంత పెట్టారు? కానీ నేనెందుకు అతన్ని తిరస్కరించానో మీకెలా చెప్పను? ఆ విషయం సక్కుబాయికి తెలిస్తే ఎంతబాధ పడుతుంది? అందుకే మీరెంత బలవంత పెట్టినా ఆ విషయాన్ని దిగమ్రింగివూరుకున్నాను. రచనల ద్వారానే దర్శించిన మాధవుకి, వాస్తవంగానే చూసిన మాధవుకు ఎంత వ్యత్యాసముందో అప్పుడు గ్రహించాను. మొగలిపొదలో మిన్నగు లుంటాయని, మొగిలిపూవు పూజకు పనికిరాదని అప్పుడే తెలిసింది. సాహిత్యానికి, ఆసాహిత్యం వ్రాసిన రచయితజీవితానికీ సమన్వయం కుదరదన్న నీ వాదనకూడా అప్పుడే అంగీకరించాను. ఆనాడు నీ వడిగిన ప్రశ్నకు ఇదే సమాధానం రాజ్యం! మధుబాబును వివాహం చేసుకోవటానికీ ఓ కారణం వుంది. సక్కుబాయి వివాహం అయిపోయిన తర్వాత ఓ రోజు స్వామీజి నాతో అన్నారు.

"తరచి చూస్తే ప్రతి జీవితంలోనూ కొన్ని దోషాలు కనిపిస్తాయి కరుణామయీ! ఏ బలహీనతా, దోషంలేనిమనిషి అసలు ప్రపంచంలో వుండనే వుండదు. జీవితాన్ని సుందర వనంగానూ, వ్యక్తుల్ని దైవాలుగానూ, ఆదర్శ వంతులుగానూ వూహించుకుని, తీరావారిల్లో ఏదోచిన్న లోపం కనిపించేసరికి విలవిలలాడిపోవటంకన్నా, అసలు ఆలోచించకుండా వూహించకుండా వుండటం మంచిది. భగవంతుడి సృష్టిలో ప్రతి మానవుడికి కొన్ని బలహీనత లుంటాయి. వాటిని అర్థం చేసుకుని. సానుభూతితో క్షమించగలిగినప్పుడే మన మానవత్వానికి సార్థకత ఏర్పడుతుంది. ఇంకో విషయమేమిటంటే, జీవితాన్ని మన యిష్టం వచ్చిన రీతిలో నడిపించుకోవాలని ప్రయత్నించి విఫలమొందటం కన్నా నడిపించిన బాటలోనే నడవటం ఎక్కువ సుఖముంది. ఈ సారి నీ వివాహవిషయంలో వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోవని ఆశిస్తున్నాను" అన్నారు. ఆ మాటలు నా హృదయంలో దాచుకున్నాను. ఆలోచిస్తే స్వామీజి చెప్పిందే సత్యమనిపించింది. అందుకే మధుబాబు నన్ను వివాహం చేసుకుంటానన్నరోజున వెంటనే అంగీకరించాను. అప్పుడాయన ఏమన్నారో తిరులూ?

"కరుణామయీ! మనిషిగా, ఎదుట మనిషిని గౌరవించగల సంస్కారం

నీలో వున్నాయని నమ్మిననిన్ను వివాహమాడుతున్నాను. ఇంక నా విషయమంటావా?

ధనవంతుడిని!

అంతమాత్రంచేత నాలో ఏ దైవాంశాలు, సంస్కార గుణాలు అదనంగా వున్నాయని అనుకోకు.

ఒకటి మాత్రంనిజం!

భార్యగా నిన్ను నిండు మనసుతో ప్రేమించ గలను" అన్నారు.

రాజ్యం! ఏస్త్రీ అయినా భర్తనుంచి అంతకన్నా ఏం కోరుకుంటుంది? ఆయనలో నాకు నిష్కల్మషత్వం, మంచితనం కనిపించాయి. నేను చేసిందిమంచో చెడో నిర్ణయించాల్సింది కాలంమాత్రమే; ఆ విషయాన్ని గురించి నేనాలోచించటంలేదు కూడ. మనవాళ్ళందరిని అడిగినట్లుచెప్పు.

స్వామీజీకి, మాతాజీకి, నా నమస్కారములు.

నీసమాధానంకోసం నిరీక్షిస్తూంటాను.

"ఇట్లు"

'కరుణామయి'

ఉత్తరం సాంతం చదివిన రాజ్యం భారంగా నిట్టూర్చింది "నీ హృదయం చాలా మంచిది కరుణా! నీ నిర్ణయం కూడా మంచిదే; నువ్వు సుఖంగా వుండాలి. అదే నా కోరిక" అనుకుంది మనసులో. ఆశ్రమం చెట్లమీదకూర్చున్న పక్షులు కిలకిలా రావాలు చేస్తున్నాయి. గాలి వూపుకు జలజలా రాలాయి పొగడ పూలు కొన్ని.

★


## మీరు నిరుద్యోగులా?

★ నేడు మన మెదుర్కొంటున్నా నిరుద్యోగసమస్య దానికి కారణాలు ...?

★ మీరు మీ అర్హతలనుబట్టి ఏ వుద్యోగాలకి సరిపోతారు ?

★ మీ అర్హతలకు తగ్గ ఉద్యోగాలు తరచుగా ఏ, యే సంస్థలలో వస్తుంటాయి ?

ఉచిత వివరములకు :

మీ చిరునామాతో తగినన్ని బిళ్ళలంటించిన కవరు జతపరచి

Vocational Ividance
&
Placement Officer
Post Bag No. 5, Vijayawada-1

వారికి వ్రాసి తెలిసికోండి,